




ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 2-12-2025 | పేజీలు: 16


## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

**మంచిర్యాల, 1, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):**

మంచిర్యాల పట్టణంలోని సంజీవయ్య కాలనీ బైపాస్ రోడ్డులో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం 17వ రోజు అన్నదాన వితరణ భిక్ష విజయవంతంగా జరిపించారు. స్వామి శరణం స్వామి శరణం దాణాలోకల్లా అన్నదానం మహాదానం అంటారు స్వామి అందుకే మన హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అన్నదాన ప్రభువైనవాడు కావున మన మంచిర్యాల పట్టణ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు మన అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ బిక్ష పెట్టాలనుకునే స్వాములు ఆలయ కమిటీ ని సంప్రదించాలని తెలిపారు. అయ్యప్ప ఆలయంలో అన్న ప్రసాద వితరణ డేట్స్ ఖాళీగా ఉన్నాయని, దయచేసి దాతలు ఎవరైనా ఉంటే ముందుకొచ్చి ఆలయ కమిటీ వారికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.



# మహిళలు, చిన్నారుల రక్షణకై షీ టీం

- షీ టీం అవగాహన ద్వారా, షీ టీం సహాయంతో తన బాల్యవి వాహాన్ని నిలిపి వేసుకున్న విద్యార్థిని
- షీ టీం ద్వారా జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన
- ఈ నెలలో 4 ఎఫ్ ఐ ఆర్, 30 పెట్టి కేసులు నమోదు
- 36 అవగాహన కార్యక్రమాలు 10 గ్రామాల సందర్శన,
- 97 హాట్ స్పాట్ లలో తనిఖీ, 39 రెడ్ హ్యాండెడ్‌గా వ్యక్తులను పట్టివేత
- విద్యార్థినిలకు సైబర్ క్రైమ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ల పై అవగాహన
- బాలల ఫిర్యాదుతో రెండు బా ల్యవివాహాలను నిలిపివేసిన షీ టీం
- మహిళలకు షీ టీం సహాయా ర్థం 8712659953 కి సంప్రదించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 1, (ప్రజా జ్యోతి)**

మహిళలకు భద్రతగా రక్షణగా ఆదిలాబాద్ “షీ టీం”లి అండ గా ఉంటుందని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి పారు. ముఖ్యంగా ఆదిలాబాద్ షీ టీం బృందం విస్తృతంగా జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రతి ఒక్క విద్య సంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తూ ప్రజల ద్వారా విద్యార్థుల ద్వారా విశేష స్పందనను అందుకుంటుంది. మహిళలకు అండగా, రక్షణగా, ధైర్యంగా ఆదిలాబాద్ షీ టీం బృందం విధులను నిర్వర్తిస్తుందని తెలి పారు. నెల రోజులలో ఆదిలా బాద్ జిల్లా షీ టీం బృందానికి 25 కాల్ సరదాగా అందులో మూడు కౌన్సెలింగ్

మిగతా 4లో



# అభివృద్ధి, పర్యావరణం రెండూ చేతులు కలిపి ముందుకు సాగాలి




9లో

- మన దేశం ఆ దిశగా మరింత ముందుకు పోవాల్సిన అవసరం ఉంది
- కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ ఛైర్మన్ ఇందర్ పాల్ సింగ్ మాథారు
- జాతీయస్థాయి “ కోల్ మైనింగ్, పర్యావరణ సుస్థిరత “ వర్క్ షాప్ లో
- అనేక పర్యావరణ చర్యలతో సింగరేణి ముందడుగు
- సింగరేణి సీఎండీ శ్రీ ఎన్. బలరామ్

# ఎస్సీలు లేని పెరిక పల్లి గ్రామంలో రిజర్వేషన్ సర్పంచ్ 2 వార్డు సభ్యులకు పడని నామినేషన్

**అధికారుల తప్పిదం గ్రామస్తులు ఆగ్రహం**

**ఖానాపూర్ డిశంబర్ 1 (ప్రజాజ్యోతి):** అధికారుల వివిధ పార్టీల నాయకుల లోపం ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తురాబాద్ మండలం పెరిక పల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలకు అన్యాయం జరిగి అధికారులపై గ్రామస్తులు విరుచుకుపడుతున్నారు వివరాల్లోకి వెళ్తే రిజర్వేషన్ల ప్రక్రియలో భాగంగా దస్తురాబాద్ మండలానికి చెందిన పెరికపల్లి గ్రామ స్థానాన్ని సర్పంచ్ సహా 2 వార్డులకు ఎస్సీలకు రిజర్వేషన్ చేశారు ఈ గ్రామంలో ఎస్సీలు లేని కారణంగా సర్పంచ్ 2 వార్డులకు ఎస్సీ అభ్యర్థులు లేక నామినేషన్లు వేయలేదు ప్రక్రియ ముగిసిపోయేంతవరకు జిల్లా ఎన్నికల అధికారులతో సహా వివిధ పార్టీ రాజకీయ నాయకులకు రాజకీయ నియోజకవర్గ మండల స్థాయి ప్రజాప్రతినిధులకు సైతం తెలియని వైనంతో పెరకపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నిక జరగకుండా నిలిచిపోయే పరిస్థితి నెలకొంది పెరిక పల్లి గ్రామస్తులు సైతం రిజర్వేషన్ల జాబితా వెలుపరచిన క్రమంలో సమయం ఉన్న తమ గ్రామంలో ఎస్సీలు లేరన్న విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారితో గాని జిల్లా కలెక్టర్ గాని స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియపరచకపోవడం దురదృష్టకరం. ఈ కారణం ఒక్కటైతే రాష్ట్ర జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు రిజర్వేషన్ల ప్రక్రియలో మండల వారీగా తీసుకున్నప్పుడు ఎస్సీలు లేని గ్రామంలో ఎస్సీల రిజర్వేషన్ చేయడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అయితే మా పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలవాల అన్నా తలంపుతో పట్టింపులు పౌరుషాలు చూపిస్తున్న వివిధ పార్టీల నాయకులకు పెరిక పల్లి గ్రామంలో రిజర్వేషన్ ఏ తరహాలో జరిగింది ఏం చేయాలన్న ధోరణి లేకపోవడం పట్ల ఆ గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు

**తప్పు సరిదిద్దుకునే అవకాశం ఉందా?**

అత్యంత విజ్ఞానవంతుల జిల్లా అధికారుల తో పాటు పట్టు పరువు నిలుపుకునే స్థాయిలో ఛాలెంజ్లు చేసే వివిధ పార్టీల నాయకులకు సైతం ఈ పెర్కపల్లి రిజర్వేషన్ పై ఊసు లేకపోవడం శోచనీయమని ప్రజలు ఆస్యాస్పదం వ్యక్తం చేస్తున్నారు అయితే 2011 జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించామని అప్పుడు 185 మంది ఓటర్లు ఎస్సీలను చూపించిన విధంగా రిజర్వేషన్లు జరిగినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు అయితే ప్రస్తుతం ఆ గ్రామంలో ఎస్సీలు లేకపోవడం వల్లే ఎన్నిక ఆగిపోయిందని దీనికి ఎలాంటి చర్యలు తీసుకున్న మార్పులేని పరిస్థితిలో ఉందని చేతులు దులిపేశారు ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికలు ఈ పెర్కపల్లి గ్రామానికి లేనట్లేనని తెలుస్తోంది ఇదంతా ముందే అందరికీ తెలుసునని తిరిగి జనాభా ప్రతిపాదికన స్పష్టమైన గణన కొత్తగా జరిగితే తప్ప ఎలక్షన్ ఉండేటట్లు కన బడటం లేదు. గడచిన ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఎన్నికలు జరిగాయని ఉపాధ్యాయులు వివరించారు ప్రస్తుతం పెర్కపల్లి గ్రామంలో ఎన్నికలు లేనట్లే నని స్పష్టమవుతుంది



# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

**డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్**

**బోథ్, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):** పొచ్చెర బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శమేందర్ రెడ్డి డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ సమక్షం లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం శమిందర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలన చూసి ఆకర్షితుడినై పార్టీ లోకి వచ్చానని బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందని అలాంటి బి ఆర్ఎస్ పార్టీకి ప్రతిగ్రామాల్లో రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారని తెలియచేసారు . తధానంతరం డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి పేద గడపకి సంక్షేమాన్ని ప్రజా ప్రభుత్వం అందిస్తుందని మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ నే అధికారం లో ఉంటుందని తెలియచేసారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ ,ప్రవీణ్ గడ్డం మనోహర్ రెడ్డి, సామ నవీన్ రెడ్డి, మామిడి పెల్లి దశరత్ ,అల్పటి శ్రీకాంత్ రెడ్డి, బడుగు రాజేశ్వర్ ,కల్లెం నర్సారెడ్డి మోర ఆశిష్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల్లో సత్త చాటాలి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**ఖానాపూర్ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు బొజ్జు పటేల్ వెల్లడి**

**ఖానాపూర్ డిశంబర్ 1(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల్లో సత్త చాటి గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఖానాపూర్ శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హొటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జనరల్ స్థానాల్లో బీసీలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల దోపిడిని ప్రజలకు వివరించలన్నారు. మొదటి విడుతలో నామినేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయని అన్నారు రెండవ విడతలో సైతం అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరిపి జనరల్ స్థానాల్లో బీసీలకు కేటాయించాలన్నారు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో గెలవబోతున్నారన్నారు. అలాగే త్వరలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.



ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి అదిలాబాద్ జిల్లా కేంద్రానికి రానున్నారని తెలిపారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు డిసిసి అధ్యక్షునిగా ఎన్నికై మొదటిసారి నిర్మల్ జిల్లా కేంద్రానికి వచ్చిన బొజ్జు పటేల్ ను మాజీ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు, కార్యకర్తలు శాలువా, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయచేర్మెన్ అర్జు మంద్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ వేణుగోపాలకృష్ణ కి సన్మానం



**ఖానాపూర్ డిశంబర్ 1(ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండల వాసి ప్రముఖ వైద్యులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ చేస్తున్న సేవలు అభినందనీయమని చర్చి ఫాదర్ అన్నారు ఆదిలాబాద్ ,ఉట్నూర్ , ఖానాపూర్ ప్రసూతి ఆసుపత్రుల సూపరింటెండెంట్ గా డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఉన్నత సేవలందించి ఉత్తమ వైద్యాధికారిగా పలు జాతీయ ,రాష్ట్ర ,జిల్లా అవార్డులు కళా రంగంలో నంది పురస్కారాలు పొందారని సోమవారం అయ్యప్ప స్వామి దీక్ష తీసుకొని మాల ధరించిన డాక్టర్ వేణుగోపాలకృష్ణ నిర్మల్ గాజులపేట చర్చిలో మెడికల్ క్యాంప్ నిర్వహించి ఆరోగ్య అవగాహన గావించారు ఈసందర్భంగా చర్చి నిర్వాహకులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ ను సన్మానించారు చర్చి ఫాదర్ రెవరెండ్ సుశీల్ కుమార్ ,చర్చి స్టీవర్ట్ అనిల్ , కే జే దేవదానం , బి ప్రభాకర్ , ఐలయ్యా , దేవీదాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాల ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం

**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాల ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన చర్యల గురించి తద్వారా ప్రాథమిక పాఠశాల ఎన్రోల్మెంట్ పెరగడంలో ఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా అందించే బాలా పెయింటింగ్ మరియు ఇండోర్ ఔట్డోర్ ప్లే మెటీరియల్ యూనిఫామ్ మరియు టైబెల్స్ పిల్లలకు అందించాలని సూచించారు త్వరలోనే అన్ని పాఠశాలలో పూర్తిస్థాయిలో




వసతులు విద్యాశాఖ ద్వారా సమకూర్చుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త శ్రీ నర్సయ్య , రిసోర్స్ పర్సన్స్ గోపాల్,వనజ,శ్రీనివాస్ రెడ్డి 14 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# గురువుల బోధనకు ప్రత్యామ్నాయం లేదు

**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న నవంబర్ నెలలో పదవి విరమణ పొందిన ఇద్దరు ఉపాధ్యాయులు మరియు ఒక జూనియర్ అసిస్టెంట్ లను ఘనంగా సన్మానించడం జరిగింది.జిల్లాలో నవంబర్ నెల 30వ తేదీన పదవి విరమణ పొందిన సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ జెడ్ హెచ్ మాసూద్, తెలుగు స్కూల్ అసిస్టెంట్ వడ్లూరి సుదర్శన్ మరియు జూనియర్ అసిస్టెంట్ ప్రహ్లాద్ ను, వారి పదవీ విరమణ సందర్భంగా జిల్లా విద్యాశాఖ తరఫున జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ సంఘం నేతలు మరియు విద్యా శాఖ సిబ్బంది సమక్షంలో శాలువా మరియు మెమెంటో లతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణానికి గురువులే కారణమని, గురువులు భవిష్యత్ సమాజ నిర్మాత లని, ఏ కాలంలోనైనా గురువుకు ప్రత్యామ్నాయం లేదని ఆయన



తెలియజేశారు.గురువు యొక్క గౌరవం ఎప్పటికీ తగ్గదని, ప్రస్తుత సమాజం గురువును చూసే దృష్టి కోణం లో మార్పు ఉందని, కానీ గురువుకు ఎప్పటికీ గౌరవం, ఆదరణ తగ్గవని ఆయన తెలియజేశారు. తాను ఇలా ఎదగడానికి గురువులే కారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ పర్యవేక్షకులు, విద్యాశాఖ సమ న్వయ కర్తలు, పదవి విరమణ పొందు ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థుల వివరాలను యుడైస్ లో నమోదు చేయాలి

**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న జిల్లాకు సంబంధించి నిర్మల్ అర్బన్ మాండలం లోని విన్నర్స్ పాఠశాలలో జిల్లా లోని ఎం ఐ ఎస్ లు సీ సీ ఓ లు, మరియు సీ ఆర్ పి లకు నిర్వహిస్తున్న వర్క్ షాప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలన్నీ తమ పాఠశాలలోని విద్యార్థుల వివరాలు, విద్యా సంబంధ వివరాలు మరియు సదుపాయాల సంబంధ వివరాలు అన్నింటిని యుడైస్ పోర్టల్లో కచ్చితంగా నమోదు చేయాలని అందుకు ఈ వర్క్ షాప్ ను అందరూ వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే విద్యార్థుల యొక్క అన్ని వివరాలు సరైన విధంగా నమోదు చేసి, అందరూ విద్యార్థులకు ఆధార్ ధ్రువపత్రాలు ఉండునట్లుగా చూడడంతో పాటు, ప్రతి



విద్యార్థికి అపార్ గుర్తింపు సంఖ్య నమోదు అయ్యేవిధంగా చూడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త లింబాద్రి, ఏపిఓ హరీష్, అన్ని మండలాల ఎంఐఎస్ లు, సిసిఓలు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ప్రజా ఫిర్యాదులపై సత్వరమే స్పందించి విచారణ చేపట్టాల ని అధికారులకు ఆదేశం
- సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే
- జిల్లా నలుమూలల నుండి వ చ్చిన 28 ఫిర్యాదుదారులు
- ఫోన్ ద్వారా సిబ్బందికి పరి ష్కారం చూపాలని ఆదేశాలు



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 1, (ప్రజా జ్యోతి):** సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం జిల్లా పోలీసు ము ఖ్య కార్యాలయంలో నిర్వహిం చిన జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్, జిల్లా నలు మూ లల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యలను ఓర్పుతో విని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా బాధితుల సమ స్యలను పరిష్కరించాలని ఆదే శాలు జారీ చేశారు. ఫిర్యాదు దారుల సమస్యల పట్ల బాధ్య తాయుతంగా వ్యవహరించాల ని, ప్రతి ఫిర్యాదు పట్ల జవాబు దారిని కలిగి ఉండాలని తెలి పారు. ప్రజల సమస్యల పట్ల ప్రత్యేకంగా సిబ్బందిని కేటా యించి దర్యాప్తును జరిపి, బా ధితులకు న్యాయం జరిగే వి ధంగా విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.



సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా నలుమూ లల నుండి 28 మంది ఫిర్యా దుదారులు వచ్చి నేరుగా జిల్లా ఎస్పీకి తమ సమస్యలను వి న్నవించుకున్నారు. తన గ్రామా లలో మండలాలలో జరుగు తున్న అసాంఘిక కార్యకలా పాల పట్ల, చట్ట వ్యతిరేక కార్య కలాపాల పట్ల జిల్లా ఎస్పీకి నేరుగా సమాచారం అందించా లన్న, సమస్యలను తెలియ జే యాలన్నా వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సం ప్ర దించవచ్చని తెలిపారు. స మాచారం అందించిన వారి వి వరాలు గోప్యంగా ఉంచ బడ తాయన్నారు. ముఖ్యంగా గం జాయి, గుడుంబా లాంటి స మాచారం ఏదైనా తెలియ జే యవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభా గం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి రోల్ ప్లే కాంపిటీషన్లో విజేత లకు బహుమతి ప్రధానం

- బహుమతులు అందించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి రోల్ ప్లే కాంపిటీషన్లో భాగంగా నారాయణ స్కూల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలు అయిన సోఫీ నగర్ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థులకు ఫస్ట్ ప్రైస్ అలాగె, రెండవ బహుమతి కేజీబీవీ జామ్ 9వ తరగతి విద్యార్థులకు గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. మొదటి విజేతలైన సోఫినర్ విద్యార్థులకు రేపు రాష్ట్రస్థాయిలో ఎస్సీఆర్టీ గోదావరి ఆడిటోరియంలో జరిగే రోల్ ప్లే కాంపిటీషన్లో జిల్లా తరఫున పాల్గొనున్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త శ్రీ నర్సయ్య మరియు జడ్జిగా వ్యవహరించిన కుబీర్ ఎంఈఓ విజయ్ కుమార్ అలాగే ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,రవి,అనసూయ పాల్గొన్నారుద

# నేడు అండర్ 14 క్రికెట్ బాలుర ఎంపిక



**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు అండర్ 14 క్రికెట్ బాలుర ఎంపిక పోటీలను లక్కీ క్రికెట్ అకాడమీ లో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ డి. భోజన్న ప్రారంభించినారు. ఈ కార్యక్రమం లో ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ శ్రీ ఏ. రవీందర్ గౌడ్, ఆర్గనైజర్ బి. వెంకటరమణ,లక్కీ క్రికెట్ అకాడమీ డైరెక్టర్ సుదర్శన్, వ్యాయమ ఉపాధ్యాయ సంఘ నాయకులు డేవిడ్ బెనహర్,వి. భూమా న్న, సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ముఖిమ్, నచ్చేందర్, మారుతీ, ప్రేమలత ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**69 వ ఎస్ జీ ఎఫ్ నిర్మల్ జిల్లా సెలక్షన్ అండర్ 14 బాయ్స్ లిస్ట్.**

విరాజ్, దీక్షిత్,శ్రీవస్సవ్,సిధార్థ్, రిషి, చరణ్ తేజ్, సూర్య తేజ్, శివ తేజ్, కపిల్, నీరజ్, భువన చంద్ర, శివ ప్రసాద్, జోయల్ డేవిస్, అదీష్, యోగేష్, కరణ్, శాన్విత్





## విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన మాజీ డిసిసి శ్రీహరి రావుకు ఘన సన్మానం

లక్ష్మణ చాంద, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన మాజీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావును మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం రోజున వారి నివాసంలో ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమ్ భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు కొండ్ర నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఠాకూర్ కిరణ్, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, నాయకులు గురాల లింగారెడ్డి, ధ్యావత్ ముత్యం పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ కు ఘన నివాళులు



లక్ష్మణ చాంద, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో సోమవారం రోజున అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన మలి దశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్‌కు లక్ష్మణ చాంద ముదిరాజుల ఆధ్వర్యంలో 16 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. వారు చేసిన సేవలను త్యాగాలను గుర్తు చేసుకొని పోస్టర్లను ముదిరాజు బిడ్డలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్రబోయిన వినేష్ ,నిర్మల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్, సుంకరి గంగయ్య, లక్కల శ్రీకాంత్, ఎర్రవోయిన సుమన్, చెవ్వ పరమేశ్వర్, బొజ్జ రవి, సుర్జాపురం సుబ్బు, బొజ్జ ప్రశాంత్, ఇట్టెం రాజు పాల్గొన్నారు.

## శబరిమాత ఆశ్రమంలో గీతా పారాయణం

మామడ డిసెంబర్ 02 ( ప్రజా జ్యోతి ): మండలంలోని పొన్కల్ గ్రామంలోనీ శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సద్గురు ఆశ్రమంలో గీత జయంతిని పురస్కరించుకొని భక్తులు శ్రీరామ జయరామ జయ జయ రామ, హరికృష్ణ హరే రామ అనే మహా మంత్రాలను జపించారు. అనంతరం గీత విశిష్టతను తెలియజేశారు. “జీవితాల్ని మార్చే గీత భగవద్గీత” అని భక్తులకు వివరించారు. అనంతరం పూజాధి కార్యక్రమాల తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యమే గ్రీవెన్స్ డే

**గ్రీవెన్స్ డే ద్వారా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ**



నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి): ఎనిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగు తుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## మహిళలు చిన్నారుల రక్షణకై “షీ టీం”

కార్యక్రమా లు నిర్వహించడం జరిగింది. నెల రోజులలో 4 ఎఫ్ఐఆర్ కేసులు 12 ఈ పెట్టి కేసులను నమోదు చేసినట్లు, అదే విదం గా పోలీస్ అక్క ద్వారా 18 ఈ పెట్టి కేసులతో, వేధింపులను అరికట్టే దిశగా కృషి చేయడం జరుగుతుంది. నెల రోజులను 10 గ్రామాలను సందర్శించి 36 అవగాహన కార్యక్రమాలను ని ర్వహించారు. నెల రోజులలో ఆదిలాబాద్ షీ టీం బృందం 9 7 హాట్స్పాట్లను తనిఖీ చేసి మహిళలను యువతులను వేధిస్తున్న 39 రెడ్ హ్యాండెడ్ గా వ్యక్తులను పట్టుకోవడం జ రిగిందని తెలిపారు. ముఖ్యం గా విశేష స్పందన అందుకుం టున్న షీ టీం బృందానికి, తన ద్వారా అవగాహన పొందిన జి ల్లాకు చెందిన ఒక బాలిక స్వ యంగా ఫోన్ చేసి తన వివా హాన్ని, తల్లిదండ్రులు చిన్న వ యసులో తన ఇష్టానికి వ్యతి రేకంగా నిర్వహిస్తున్నారని ఫి ర్యాదుతో షీ టీం బృందం, సిడ బ్ల్యుసి అధికారుల సహాయం తో ఆ బాల్యవివాహాన్ని నిలిపి వేశారు. బాధితులు మహిళలు యువతులు ఎలాంటి సంద ర్భంలోనైనా బాల్యవివాహాలు జరుగుతున్న నిర్భయంగా ఆది లాబాద్ షీ టీం బృందం 8712 659953 నెంబర్ ద్వారా సంప్ర దించవలసిందిగా తెలిపారు. ఎలాంటి అత్యవసరం సమ యంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చు అన్నారు. షీ టీం బృందాలు జిల్లాలోని ప్రతి ఒక్క కళాశాల లో పాఠశాలల్లో సం దర్శిస్తూ విద్యార్థినిలకు ప్రస్తుత సమాజంలో ఎదురవుతున్న నే రాలపై పూర్తి అవగాహన క ల్పించారు, అదేవిధంగా సైబర్ క్రైమ్ ద్వారా మహిళలకు వే ధింపులు, మహిళలు మోస పోతున్న తీరులను వివరిస్తూ చైతన్య పరచడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా షీ టీం బృందావన సభ్యులకు అతి వ ల మోస పోతున్న బాధింపబ డుతున్న సందర్భాలలో ము ఖ్యమైనది పెళ్లికి ముసుపు ప్రే మ పేరుతో కొందరు ప్రేమికులు ఫోటోలు వీడియోలు తమ సర దా కోసం తీస్తూ తదుపరి ప్రేమ విఫలమైన కారణంగా మహిళ లకు బ్లాక్మెయిలింగ్ చేస్తూ, వే ధింపులు చేస్తూ ఉండడం జరు గుతుందని, వాటిపట్ల మహిళ లు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి చెడు మా ర్గంలో పయనించకుండా, సక్ర మంగా ఉండాలని సూచించారు. ఆదిలాబాద్ షీటీం బృంద సభ్యులు ఎఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజి జెడ్పి టీసి భక్షి నాయక్

ఖానాపూర్ డిసెంబర్ 1( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్నారం మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు భక్షి నాయక్ సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ నాయకత్వంలో పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ గులాబీ ఖండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం పాటుపడతానని బక్షి నాయక్ అన్నారు



# నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా సాదు శివ నియామకం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 01,ప్రజా జ్యోతి:** నిర్మల్ జిల్లా కేంద్రం లో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి తన కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని అంకితభావం, నిబద్ధతను గుర్తించి, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అధికారికంగా నియమించారు. నియామకం ద్వారా సమితి సిద్ధాంతాలు, లక్ష్యాలు, విధానాలను తెలంగాణ రాష్ట్ర నిర్మల్ జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేస్తూ, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని నియామకం మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్,సుంకే ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కత్తి




విష్ణు,పట్టణ అధ్యక్షుడుడు బిక్క రాజేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిందని అన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన పి. సుదర్శన్ రెడ్డికి స్వాగతం పలికిన బోరంచు శ్రీ కాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 1, (ప్రజా జ్యోతి):** ఈ నెల 4 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న తెలంగా ణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప ర్యటనను పర్యవేక్షించేందుకు జిల్లా కేంద్రానికి విచ్చిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి ని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ డిసిసి అ ధ్యక్షులు నరేష్ జాదవ్ లతో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రె స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీకాంత్ రెడ్డి మావల బై పాస్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాం గ్రెస్ శ్రేణులతో కలిసి శాలువా తో వారిని సన్మానించి స్వాగ తం పలికారు. ఈనెల 4 న జర గబోయే సీఎం పర్యటనను వి జయవంతం చేసేలా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పని చే యాలని సుదర్శన్ రెడ్డి పిలు పు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు సాజి ద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియ ర్ నాయకులు సంజీవ్ రెడ్డి,



గంద్రత్ సుజాత, గణేష్ రెడ్డి, సంతోష్ రావు , డేరా కృష్ణా రె డ్డి, మావల మండల అధ్యక్షు లు ధర్మపురి చంద్ర శేఖర్, మా జీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, రహీం ఖాన్, రెండ్ల రాజ న్న , ప్రవీణ్ రావుల, అలీమ్ ఖాన్, సమీ ఉల్లాఖాన్, దినేష్ , అక్షయ్ తదితరులు ఉన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి





**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 1, (ప్రజా జ్యోతి):** ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్క రూ అవగాహన కలిగి ఉండాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలి పారు. ప్రపంచ ఎయిడ్స్ దినో త్సవం సందర్భంగా సోమవా రం స్థానిక జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై విస్తృత అవగాహన కల్పిం చాలని, ఎయిడ్స్ వ్యాధి గ్రస్థు ల సహాయర్థమై జిల్లాలో ఎయి డ్స్ నిర్ధారణ, కౌన్సిలింగ్ కేంద్రా లు ఉన్నాయని తెలిపారు. పా ఠశాల స్థాయి నుంచే విద్యార్థు లకు ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి అధికంగా ప్రబలే అవకా శం ఉన్న ప్రత్యేక వర్గాలను గు ర్తించి ఎప్పటికప్పుడు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించా లన్నారు. వ్యాధి గుర్తించిన బా ధితులకు సత్వర చికిత్స అం దించాలని తెలిపారు. ప్రసూతి మరణాల రహిత జిల్లాగా తీర్చి దిద్దేలా అధికారులు, సిబ్బంది మరింత పట్టుదలతో పనిచే యాలని సూచించారు. అనం తరం ఎయిడ్స్ నియంత్రణకు సేవలందించినందుకు గాను పలువురు వైద్యులకు, ఎయి డ్స్ పై నిర్వహించిన వివిధ పో టీలలో ప్రతిభ కనబరిచిన వి ద్యార్థులకు మె మోంటాలను కలెక్టర్ అందజేశారు. అంతకు ముందు జిల్లా వైద్య సిబ్బంది, విద్యార్థులతో కలిసి కళాజాత బృందం డప్పు పాటలతో ప్రజ లకు ఎయిడ్స్ వ్యాధి నియంత్ర ణపై అవగాహన కలిగేలా ర్యా లీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ రాజేశ్వర్, డిఎంహె చ్ ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వైద్యు లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యక ర్తలు, విద్యార్థులు, ఇతర అధి కారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రం పరిశీలన

**బోథ్, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కుచులాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో ఎల్ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని కార్యదర్శి అశోక్ కు సూచించారు. ముఖ్యంగా మండలంలోని 21 గ్రామ పంచాయతీలు 182 వార్డులకు గుర్తించిన ఆరు క్లస్టర్లలో బోథ్ కుచలాపూర్ ,అందూర్ ,కౌటా, మర్లపల్లి, బాబేర తాండ లకు ఈనెల 3 నుండి 3 రోజుల పాటు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. కావున నామినేషన్ వేసే అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలని కోరారు. చివరి నిమిషం రద్దీ వరకు వేచి చూడకుండా మొదటి రోజున నామినేషన్లు వేయుటకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ రాజ్ కుమార్, ఈసీ మధు, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు ఉన్నారు.

# కేజీబీవీ నర్సాపూర్ జి నీ సందర్శించిన సివిల్ జడ్జ్



**నిర్మల్, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలంలో ఈరోజు కేజీబీవీని సందర్శించిన సివిల్ జడ్జి రాదిక. వారు విద్యార్థులతో మాట్లాడుతూ కోర్టు గురించి, చట్టాల గురించి పిల్లలకి అవగాహన కల్పించారు. పిల్లలు వారి లక్ష్యాన్ని చేరుకోవడానికి. ప్రత్యేకమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి అని చెప్పారు. సివిల్ జడ్జిని స్పెషల్ అధికారి వీణ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నరేందర్, నర్సాపూర్ జి కేజీబీవీ స్కూల్ స్పెషల్ అధికారి వీణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాల్లో తొలి విడత దరఖాస్తుల ప్రక్రియ సజావుగా పూర్తి

**మంచిర్యాల ,30,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాల్లో తొలి విడత సర్పంచ్ , వార్డ్ మెంబర్ల తొలి విడత దరఖాస్తుల ప్రక్రియను సంబధిత అధికారులు సజావుగా పూర్తి చేశారు . డిసెంబర్ 11 న జరిగే తొలి విడత సర్పంచ్ ఎన్నికల కోసం మొదటి ఫేజ్ నామినేషన్ గురువారం నుంచి అనగా నవంబర్, 27 నుంచి 29 వరకు దరఖాస్తులను జిల్లలో స్వీకరించారు . జిల్లాలోని 16 మండలాలలో జరుగనున్న సర్పంచ్ ఎన్నికలకు మొదటి విడత జరుగుతున్న దండేపల్లి మండలం లో 31 సర్పంచు ఎన్నికలకు 171 మంది నామినేషన్ లను దాఖలు చేశారు . హాజీపూర్ మండలంలో 12 సర్పంచు ఎన్నికలకు 74 మంది, జన్నారం మండలంలో 29 సర్పంచు ఎన్నికలకు 170 మంది, లక్షట్టిపేట మండలంలో 18 సర్పంచు ఎన్నికలకు 103 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు . మొత్తం ఎన్నికలు జరుతున్న ఈ నాలుగు మండలాలకు కలిపి 90 సర్పంచులకు గాను 518 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చెశారు. అదేవిధంగా వార్డ్ మెంబర్ల పదవులు 816 కాగా, నామినేషన్లు దండేపల్లి మండలం లో 278 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 576 మంది నామినేషన్ లను దాఖలు చేశారు . హాజీపూర్ మండలంలో 106 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 245 మంది, జన్నారం మండలంలో 272 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు



543 మంది, లక్షట్టిపేట మండలంలో 160 వార్డ్ మెంబర్ల ఎన్నికలకు 385 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు . మొత్తం ఎన్నికలు జరుతున్న ఈ నాలుగు మండలాలకు కలిపి 816 వార్డ్ మెంబర్ల లకు గాను 1749 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చెశారు. ఇక అసలు విషయానికి వస్తే నామనేషన్ వీరంతా ఉపసంహరణ తేది లోపు ఎంతమంది ఎన్నకల పోటీలో ఉంటారో లెక్క తేలాల్సి ఉన్నది . ఈ లోగ కాంగ్రెస్ పార్టీ తో పాటు బిజెపి, బిఆర్ఎస్ అలాగే ఈ ప్రాంతం లో ఉన్న సిపిఐ , బిఎస్పి లు అలాగే కొత్తగా వచ్చిన టి ఆర్పి పార్టీ లు ఇందులో ఎంతమందికి గాలం వేసి తమ వైపు లాక్కుంటారో అనే విషయం పై కూడా ఓటర్లు ఒక లుక్కు వేసి ఆసక్తిగా గమనిస్తున్నారు .బేర సారాలు అన్ని జిల్లాలతో పాటు ఈ జిల్లాలో కూడా మొదలు అయినట్లు వార్తలు గుప్పు మంటున్నాయి .

# సీఎం పర్యటనకు పటిష్ఠ ఏర్పా ట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 1, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 4న జిల్లాలో చేసే పర్యటనను దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖ లు సమన్వయంతో పటిష్ట ఏ ర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా సంబంధిత అధికా రులను ఆదేశించారు. సోమ వారం సాయంత్రం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన సమీక్షా స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ముఖ్యమంత్రి పర్యటన లో ఎలాంటి లోపాలు చోటు చే సుకోకూడదని హెచ్చరించారు. స్టేజ్ ఏర్పాటు, వైద్య శిబిరం, పారిశుధ్యం, పార్కింగ్, తాగు నీరు, విద్యుత్ సరఫరా వంటి ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పర్య టన రోజున అధికారులు క్షేత్ర స్థాయిలో మానిటరింగ్ చేయా లన్నారు. ఏరోడ్రోమ్ లో హెలి పాడ్, పోలీస్ ఏఆర్ హెడ్ క్వా ర్టర్స్ అభివృద్ధి పనుల శంకు స్థాపనలు, అలాగే ఇందిరా ప్రి యదర్శిని స్టేడియంలో నిర్వ హించనున్న ప్రజా సమావేశాని కి సంబంధించిన ఏర్పాట్లను స మగ్రంగా పరిశీలించాలని ఆ యన ఆదేశించారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ మాట్లాడు తూ పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, మార్గాల గుర్తింపు వంటి అంశాలపై విభాగాలకు దిశానిర్దేశం చేశారు. సిఎం పబ్లి క్ సమావేశానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశ మున్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యామలా దే వి, రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ స లోని చాబ్రా, అదనపు ఎస్పీలు సురేందర్ రావు, ఏఎస్పీ మౌని క, వివిధ అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్






**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 1, (ప్రజా జ్యోతి)** ఈ నెల 4వ తేదీన రాష్ట్ర ము ఖ్యమంత్రి జిల్లా పర్యటన నేప థ్యంలో సోమవారం ఇందిరా ప్రి యదర్శిని స్టేడియంలో సభ ఏ ర్పాట్లను, ఏరోడ్రమ్ గ్రౌండ్లో హె లిపాడ్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి పరి శీలించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో పాటు అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, అధి కారులు, తదితరులు పాల్గొ న్నారు.




# రిమ్స్‌లో బాధితులను పరామ ర్శించిన మాజీ ఎంపీ, రాజ్ గోం డ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షు లు సోయం బాపురావు

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 1, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్న పలు బాధితుల కు టుంబాలను బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ తో కలిసి పరామర్శిం చారు. బాధితుల ఆరోగ్య పరి స్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పరామ ర్శిం చిన వారిలో ఇస్రూ (రఘుగూ డ, ఇచ్చోడ), కిషన్ (మందప ల్లి, ఇంద్రవెల్లి), సాగర్ (మాన్కా పుర్, నార్నూర్), మను దాస్ (నవేగం, ఇచ్చోడ) గ్రామాలకు చెందిన పలు బాధితులకు మె రుగైన వైద్యం అందించాలని, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ని ఆయన కోరారు. ఈ సంద ర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారు.

# కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయాన్ని సందర్శించిన డీ సీసీ అధ్యక్షులు



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 1, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియామ కమైన నరేష్ జాదవ్ సోమ వా రం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించా రు. స్థానిక శ్రేణులతో కలిసి అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆయనకు పూల బొకేతో ఘన స్వాగతం పలికారు. శా లువాతో సత్కరించారు.అంతా కలిసి కట్టుగా పని చేసి పార్టీ బ లోపేతానికి స్థానిక సంస్థల ఎ న్నికల్లో పార్టీ మద్దతు అభ్యర్థు ల విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజి ద్ ఖాన్, గోక గణేష్ రెడ్డి, బో రంచు శ్రీకాంత్ రెడ్డి, అల్లూరి సంజీవ్ రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్‌యాక్ట్ అమలు
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల ,01,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు . ఈ నిషేధాజ్ఞలు 1,డిసెంబర్, 2025 నుంఛి 1,జనవరి ,2026 వరకు కొనసాగుతాయని , పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**


రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని , చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని




అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 1,డిసెంబర్, 2025 నుంఛి 1,జనవరి ,2026 వరకు కొనసాగుతాయన్నారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఏ ) %ఆ% ( బి ), %ఆ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నంబర్ %×ఆ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం 1,డిసెంబర్, 2025 ఉదయం 6 నుంఛి 1,జనవరి ,2026 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందని తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని , బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు



# మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల లోని అన్ని శాఖల ఉద్యోగులు డిసెంబర్ 10 లోపు సభ్యత్వం పూర్తిచేసి చేయాలి

- టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి

**మంచిర్యాల ,01,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల లోని అన్ని శాఖల ఉద్యోగులు డిసెంబర్ 10 లోపు సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కోరారు . ముమ్మరంగా కొనసాగుతున్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా సోమవారం మంచిర్యాల జిల్లా ఫారెస్ట్ కాంప్లెక్స్ లో టీఎన్జీవో ఫారెస్ట్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు, టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి విచ్చేయగా జిల్లా లోని అన్ని యూనిట్ల ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి 46 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు . ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటదన్నారు . ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాబు , మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ , కార్యదర్శి అజయ్ ప్రశాంత్ , ఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు రాంకుమార్ , తిరుపతి , మంచిర్యాల యూనిట్ సభ్యులు ప్రకాష్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా ద్వితీయ మహాసభ విజయవంతం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్స్‌లో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా ద్వితీయ మహాసభ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మహాసభ తొలి రోజు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ యూనియన్ల కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కార్యదర్శి బి. మధు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమని, వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్ర్యం నాటి నుండి కార్మికులు దీర్ఘకాలంగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో ఈ కోడ్స్‌ను తీసుకురావడం కార్మికుల హక్కులను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని విమర్శించారు. యూనియన్ ఏర్పాటు హక్కు, సమ్మె హక్కు, 8 గంటల శ్రమకాలాన్ని 12 గంటలకు పెంచడం వంటి విషయాలతో కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో సిఐటియు నిరంతర పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. మహాసభ రెండవ రోజు కార్మికుల సమస్యలు, భవిష్యత్ పోరాటాల దిశ నిర్దేశంపై విస్తృత చర్చలు జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.




# సిర్పూర్(టి) స్థానిక సంస్థల ఎన్నికల క్లస్టర్లను అధికారుల తో కలిసి పర్యవేక్షించిన జెడ్పిసిఈఓ లక్ష్మీనారాయణ

- చీలపల్లి సర్పంచ్ స్థానానికి గేడం నాగేష్, వేంపల్లి సర్పంచ్ స్థానానికి కుమారస్వామి నామినేషన్ దాఖలు చేయగా
- సిర్పూర్ (టి) 13వ వార్డు సభ్యుని స్థానానికి నామినేషన్ నమోదు చేసుకున్న తిరుపతి

**సిర్పూర్ (టి) నియోజకవర్గం నవంబర్ 30, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో రెండో విడత స్థానిక సంస్థల ఎన్ని కల్లో భాగంగా 16గ్రామ పంచాయ తీల పరిధిలోని కేటాయించిన 6 క్లస్టర్లను సుప్రిండెంట్ తోటజీ, ఆర్వో శంషుద్దీన్,ఏఆర్ఓ రాకేష్, తహసిల్దార్ రహీముద్దీన్,ఎంపీ డీఓ, సత్యనారాయణ, ఎంపీఓ వినోద్ లతో కలిసి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జెడ్పి సీఈవో లక్ష్మీనారాయణ అనంతరం వారు మాట్లాడుతూ! మండల కేంద్రంలో 16 గ్రామ పంచాయతీల సర్పంచ్,144 వార్డ్ స్థానాలకు రెండు విడత ఎన్నికలో భాగంలో తొలి రోజు అధికారుల తో కలిసి 6 క్లస్టర్లను పర్యవేక్షించా మని అన్నారు.ఎన్నికల సామాగ్రి ని అందుబాటులో ఉంచుకోవాల ని ఎలాంటి అవాంఛనీయ ఘటన లు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు సజావుగా జరిగేందుకుసంబంధిత శాఖ అధికారులు ఏర్పాటు చేయాలని అన్నారు.తొలిరోజు వేంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానా నికి ఆత్మకూరి కుమారస్వామి, చిలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి గేడం నాగేష్, నామినేషన్ దాఖలు చేయగా సిర్పూర్(టి)13వ వార్డు సభ్యుని స్థానానికి నామినేషన్ నమోదు చేసుకున్న తిరుపతి రెండు సర్పంచ్ స్థానాలు, ఒక వార్డ్ మెంబర్ కలిపి ఈరోజు మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీఓ పి. సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్యూటీ అధికారులు,పంచాయతీ సెక్రటరీలు ప్రవీణ్,తిరుపతి లు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను,తక్షణమే పరిష్కరించాలి.

అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి.

జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన..

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య.

సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల భారీ ధర్నా.



**కాగజ్ నగర్ టౌన్,డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి ):** జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది వందలాది మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు. సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా... జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే...అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి జిల్లా అధ్యక్షుడు వద్నాల వెంకన్న సూచన మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాజ్ ఖాన్, మరియు వివిధ జిల్లాల నుండి కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు, అక్బర్ పాషా, పంతాటి రవీందర్, పి.గోపాల్, ఎం.గోపాల్, జక్కుల విజయకుమార్, స్వామిదాస్, మిట్టపల్లి మధు, మిద్దెల సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, నీల నరేష్ , మల్లేష్, అశోక్,శంకర్, డప్పు రామస్వామి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు..

# 75 మంది కాంట్రాక్ట్ కార్మికుల పేర్ల సమస్యను పరిస్కరించాలి








✦ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు దేవసత్యం

**మంచిర్యాల ,01,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ ను మంచిర్యాల తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు దేవసత్యం ఆధ్వర్యంలో కార్మికులు కలిశారు . 75 మంది పేర్ల సమస్యను పరిస్కరించాలని కోరారు . ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కమిషనర్ ను సోమవారం పిలిపించుకొని మాట్లాడడం జరిగిందని అలాగే అతి త్వరలో ఆ 75 మంది పేర్లు సమస్యను తీరుస్తానని మాట ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు దేవసత్యం తెలిపారు . 75 మంది పేర్లు వచ్చినాకనే మన కార్మికులకు అందరికీ జీతాలు వేస్తారని అలాగే విలీనమైన గ్రామాలకు కూడా మూడు నెలల వేతనాన్ని మన వేతనం తో కలిపి ఇస్తారని కార్పొరేషన్ కమిషనర్ చెప్పడం జరిగిందన్నారు . అలాగే ఇచ్చే దుస్తులు, వచ్చే సంవత్సరం సంక్రాంతి పండుగకు ముందు ఇచ్చే సబ్బులు, నూనెలు కూడా జనవరి 5 తారీకు వరకు ఇవ్వాలని చెప్పడం జరిగిందన్నారు . కచ్చితంగా పండుగకు ముందు ఇప్పిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారని తెలిపారు . అలాగే విలీన గ్రామాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కార్పొరేషన్ జీతం ఇవ్వాలని కోరడం జరిగింది దీనికి కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి తిరిగి ఎమ్మెల్యే వచ్చిన వెంటనే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని మాట ఇవ్వడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు దేవసత్యం, కోకిల శ్రీనివాస్, అవునూరి గోపాల్ , చిప్పకుర్తి నర్సింగ్, రేగుంట వెంకటి, దాసరి సుమన్, లింగంపల్లి సత్తయ్య, మల్లేష్ సవీన్, కార్మికులు పాల్గొన్నారు



క్యాతనపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు కాంగ్రెస్ కార్యకర్త గోపతి బానేష్, బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 50 యూనిట్ల రక్తాన్ని దానం చేసి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ, రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడే మహత్తర సేవ అని పేర్కొన్నారు. మంత్రి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు. సేకరించిన రక్తం తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, చిన్నారులు, గర్భిణీ స్త్రీలు వంటి అత్యవసర అవసరాలున్న వారికి ప్రాణ రక్షణ కోసం వినియోగించబడుతుందని చెప్పారు.గోపతి బానేష్ రక్తదాతలకు ఐ.ఆర్.సి.ఎస్ బ్లడ్ బ్యాంక్ యాజమాన్యానికి, టెక్నీషియన్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జిల్లా ప్రతినిధి వద్నాల శ్రీనివాస్, స్థానిక నాయకులు మేకల శ్రీనివాస్, మల్లేష్, గోలి శ్రీనివాస్, నాగరాజు, గడికొప్పుల తిరుపతి, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ప్యాడి సెంటర్ల పై అడిషనల్ కలెక్టర్ సందర్శన

**జైపూర్: నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :** ఐకెపి ప్యాడి సెంటర్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ సందర్శించారు,జైపూర్ మండల పరిధిలోని గంగిపల్లి,శెట్టిపల్లి, కుందారం,నర్సింగాపూర్ లో ఉన్న ఐకెపి ప్యాడి సెంటర్లను ఆదివారం అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య,డిపిఎం (నాన్%-%ఫామ్)సారయ్య కలిసి పరిశీలించారు.సెంటర్లలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకొని, సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా, సెంటర్లు కూడా నష్టపోకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహణ జరగాలని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తేమ శాతం ప్రకారం అర్హులైన రైతుల ధాన్యం మాత్రమే పంపిణీ చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.ఈ పరిశీలనలో ఏపీఎం సంతోష్ కుమార్, సంబంధిత సీసీలు, సెంటర్ బుక్ కీపర్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి: డీసీపీ భాస్కర్

**జన్నారం, డిసెంబర్ 1(ప్రజాజ్యోతి):** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జన్నారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, ఎస్పై జి.అనూష తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం చింతగూడ తదితర గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు.సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని,పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోటీ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పోటీ అభ్యర్థులు, అధికారులు ఉన్నారు.

# అభివృద్ధి, పర్యావరణం రెండూ చేతులు కలిపి ముందుకు సాగాలి

**మంచిర్యాల ,01,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** పర్యావరణం, అభివృద్ధి రెండూ కలిసి నడిచినప్పుడే సుస్థిర కోల్ మైనింగ్, ప్రగతి సాధ్యమవుతాయని, అభివృద్ధి కోసం పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేయడం ఇక కుదరదని కేంద్ర పర్యావరణ అటవీ శాఖ ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ ఛైర్మన్ ఇందర్ పాల్ సింగ్ మాథారు అన్నారు . హైదరాబాద్ లో సోమవారం సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన " కోల్ మైనింగ్, పర్యావరణ సుస్థిరత"అనే అంశంపై జరిగిన జాతీయస్థాయి వర్క్ షాప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాయని, ఈ విషయంలో మనం కొంత వెనుకబడి ఉన్నామన్నారు. మానవాళి పర్యావరణకు నష్టం కలిగిస్తున్న నేపథ్యంలో ప్రకృతి ప్రకోపిస్తోందని, అది వరదలు భూకంపాలు , ధ్రువ ప్రాంతంలో మంచు కరగడం, హిమాలయాలు కరిగిపోవడం వంటి చర్యలు మనకు కనిపిస్తోందన్నారు. కనుక పర్యావరణకు ఎక్కువ ప్రాధాన్యతని ఇస్తూ మైనింగ్ నిర్వహించటం ఎలా? అనే అంశం పైన ఈ వర్క్ షాప్ లో మేధావులు మంచి నిర్ణయాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఎక్స్ పర్ట్ అప్రైజల్ కమిటీ మెంబర్ సెక్రటరీ సుందర్ రామనాథన్ మాట్లాడుతూ, పర్యావరణహితంగా కొంత మైనింగ్లో మార్పులు వచ్చినప్పటికీ ఇవి మరింతగా పెరగాలని సూచించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ మొదటి నుంచి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ దిశా నిర్దేశంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటూ మైనింగ్ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇవి కాక తాము పర్యావరణ హితంగా ఓవర్ బర్డెన్ నుండి ఇసుక తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, వాతావరణ కాలుష్యం జరగకుండా మిస్ట్ స్ప్రేయింగ్, డ్రై ఫాగ్ డస్ట్ సప్రెషన్ పద్ధతులు అవలంబిస్తున్నామని వివరించారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, పంప్డ స్టోరేజీ ప్లాంట్లను, గ్రీన్ హైడ్రోజన్, జియోథర్మల్ ఎనర్జీ వంటి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని , థర్మల్ పవర్ ప్రాజెక్టులో వెలువడే ఫ్లూ గ్యాస్ నుంఛి కార్బన్ డయాక్సైడ్ ను వేరుపరిచి మిథనాలును తయారు చేసే ప్లాంట్ ను ప్రయోగాత్మకంగా చేపట్టామని, ఇవి కాక భూగర్భ జలాల పెంపుదలకు నీటి బిందువు జలసింధువు అనే కార్యక్రమం ద్వారా 62 కొత్త చెరువుల నిర్మాణం చేపట్టామని, 45 చెరువుల్లో పూడిక తీశామని వివరించారు. పర్యావరణ, జీవావరణ సమతుల్యత దెబ్బ తినకుండా మైనింగ్ రంగంలో ముందుకు పోవడానికి సింగరేణి సంస్థ సదా సంసిద్ధంగా ఉంటుంధన్నారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా పలు బొగ్గు కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు, పర్యావరణ శాస్త్రవేత్తలు లలిత్ కపూర్, డాక్టర్ ఉమేశ్ జగన్నాథరావు కహలేకర్, డాక్టర్ సంతోష్ కుమార్ హంపన్నవార్, ఎస్.చంద్రశేఖర్, కె.బి.బిశ్వాస్, ప్రొఫెసర్ శ్యామ్ శంకర్ సింగ్, డాక్టర్ వినోద్ అగర్వాల్, మహిపాల్ సింగ్, డాక్టర్ రాజేశ్ ప్రసాద్ రస్తోగి, తరుణ్ కత్తుల, ఎన్.జ్యోతి కుమార్, కె.లక్ష్మా పాల్గొన్నారు. ఈ వర్క్షాప్ ఉద్దేశాలను డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు ముందుగా వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, ఈడీ(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్రీ) సైదులు, కార్పోరేట్ జీఎంలు, ఏరియా జీఎంలు తదితరులు పాల్గొన్నారు. మొత్తం 7 టెక్నికల్ సెషన్లను నిర్వహించారు. వీటిలో ప్రధానంగా అటవీ భూముల బదలాయింపు, గనులతో చేపట్టవలసిన రీక్లెమేషన్, బయోడైవర్సిటీ పనులు, భూగర్భ జలాల సమతుల్యత పాటింపులో తీసుకోవలసిన జాగ్రత్తలు చట్టాలు మైనింగ్ సంస్థల కర్తవ్యాలు అనే అంశాల పైన సుదీర్ఘంగా చర్చించారు .

# ఐద్వా ఆధ్వర్యంలో వైన్‌షాప్‌ను 500 మీటర్లు దూరం మార్చాలంటూ కలెక్టర్‌కు వినతి



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి:** కాగజ్‌నగర్ మండలం ఇస్‌గాంవ్ %-% నజ్రుల్ నగర్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న వైన్‌షాపును గ్రామానికి 500 మీటర్ల దూరంలోకి మార్చాలంటూ మహిళలు, ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వినోద, నాయకులు షాహినీ, సుచిత్ర మాట్లాడుతూ నజ్రుల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో కేటాయించిన వైన్‌షాపును గతంలో పెంచికలపేట మెయిన్‌రోడ్డులో పంచశీల నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేశారని, అయితే ఈ సంవత్సరం ఆ షాపును ఇండ్ల మధ్యలో, మహిళలు, విద్యార్థులు ఎక్కువగా తిరిగే ప్రాంతానికి 500 మీటర్లు ముందుకు తరలించడం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకమని విమర్శించారు. ఇండ్ల మధ్యలో వైన్‌షాపు ఏర్పాటు చేస్తే మహిళలు, విద్యార్థులు, సామాన్య ప్రజలు మందుబాబుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఎక్కువ అని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సాయంత్రం సమయంలో జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతంలో షాపు ఏర్పాటు చేయడం మహిళల భద్రతపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అందువల్ల నజ్రుల్ నగర్ గ్రామపంచాయతీకి 500 మీటర్ల దూరంలో, నామనగర్ వెళ్లే మార్గంలో వైన్‌షాపును ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు సుచిత్ర రానా, మమత రానా తదితరులు పాల్గొన్నారు.




# రామగుండంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు పునరుద్ధరణ

**ఎద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**మంచిర్యాల ,01,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** రామగుండం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం గత రెండు సంవత్సరాలుగా జరుపుతున్న కృషిని మరో ముందడుగుకు తీసుకెళ్లినట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం తెలిపారు. ఈ విషయం పై అనేకసార్లు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడుని ప్రత్యక్షంగా కలిసి మాట్లాడిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. మొదట ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించిన సైట్‌లో కొండలు ఉండటం, అడ్డంకులు ఉండటం వల్ల వారు ఆ లొకేషన్‌ను రిజెక్ట్ చేశారని, కానీ మళ్లీ వారిపై ఒత్తిడి చేసి, ప్రీ-ఫీజిబిలిటీ స్టడీని కొత్త లొకేషన్‌పై నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు .రేవంత్ రెడ్డి నాయకత్వంలో 50 లక్షలు ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం సెంటర్‌కు చెల్లించినట్లు , ఈ స్టడీని వేగవంతం చేయడానికి నేడు కూడా సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీలో మంత్రి రామ్మోహన్ నాయుడును మరోసారి కలిసి చర్చలు జరిపినట్లు వంశీకృష్ణ వెల్లడించారు. మంత్రి హామీ ఇచ్చారని, డిసెంబర్ 3 లేదా 4 తేదీలలో ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా టీమ్ రామగుండం ప్రాంతాన్ని సందర్శించి, కొత్త ల్యాండ్ సర్వే చేస్తుందని, ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ పూర్తయ్యాక భూసేకరణ, తుది నిర్ణయాలకు వెళ్లే అవకాశం ఉంటుందని ఎంపీ వివరించారు .ఎయిర్పోర్ట్ స్థాపన వల్ల రామగుండం, సింగరేణి ప్రాంతం, పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలు సహా మొత్తం పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని, ఇది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తీసుకొస్తుందని, అందరూ సహకరించాలని, అందరి ఆశీర్వాదంతో రామగుండంలో ఎయిర్‌పోర్ట్ వచ్చేవరకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు .

# ఓటర్ కార్డు ఉన్నప్పటికీ లిస్ట్‌లో పేరు లేకపోవడంతో మాకిడి మహిళా అభ్యర్థి ఆందోళన

**సర్పంచ్ రిజర్వేషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి నళిని కలెక్టర్ కు వినతి**



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి:** సిర్పూర్ టీ మండలం హుడ్కిలి గ్రామ పంచాయతీ పరిధిలోని మాకిడి గ్రామానికి చెందిన తాడే నళిని ఓటరు కార్డు ఉన్నప్పటికీ, ఓటర్ లిస్ట్‌లో ఆమె పేరు లేకపోవడం వల్ల ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టరేట్కు చేరుకుని, కలెక్టర్ వెంకటేష్ ధోత్రేను కలసి వినతి పత్రం అందజేశారు. తనకు ఓటర్ లిస్టులో పేరు ఎలా తొలగించబడిందో తెలియదని, దీనిపై ఆమెకు ఎటువంటి సమాచారం అందలేదు అని నళిని తెలిపారు. తన గ్రామపంచాయతీలో సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సీ మహిళల కోసం ఉన్నందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సర్పంచ్ గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు. ఓటరు కార్డు లేకపోవడం వల్ల తన నామినేషన్ రిజెక్ట్ కాకుండా చూడమని కలెక్టర్‌ను వినతి చేశారు. ఈ సమస్యకు వెంటనే పరిష్కారం లేకపోతే, ఆమె గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో హక్కు వినియోగించలేనవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# మావోల లొంగుబాటు పై "ప్రజాజ్యోతి " ప్రత్యేక కథనం!



**మంచిర్యాలరూరల్ డిసెంబర్01(ప్రజాజ్యోతి ):** అడవిలో ఉదయం కమ్మిన మబ్బులను చీల్చుకుంటూ భద్రతా బలగాల దళాలు ముందుకు సాగుతున్నాయి. బీజపూర్, సుక్మా, కొండగావ్, భద్రాద్రి %–% సరిహద్దు ప్రాంతాల్లో నిన్నమొన్నటిలా వినిపిస్తున్న తూటాల మోత%ో% ఎన్‌కౌంటర్‌ల కథలు%ో% మళ్లీ "రెడ్ జోన్"పై దృష్టిని కేంద్రీకరించాయి.గత కొన్ని రోజులుగా వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లు, అగ్రనేతల హతము, లొంగుబాట్ల వెల్లువ, మావోయిస్టు ఉద్యమాన్ని గుండెల్లో కొరికే పరిస్థితి తీసుకువచ్చాయి.

**ఎన్‌కౌంటర్ల సునామీ మావోయిస్టులపై కత్తి మోపిన భద్రతా బలగాలు!**

2025 ప్రారంభం నుంచే కేంద్ర%–%రాష్ట్ర బలగాలు చేపట్టిన ఆపరేషన్లు వేగం పెంచాయి. అడవి మార్గాలను ముట్టడిస్తూ, కొత్త శిబిరాలు స్థాపిస్తూ, మావోయిస్టుల ప్రధాన కేంద్రాలపై వరుస దాడులు సాగుతున్నాయి.మూడు వారాల్లోనే పలుచోట్ల పెద్ద ఎన్‌కౌంటర్లు,పలువురు కీలక దళ నాయకుల మృతి,అడవుల్లో బలగాల ఆధిపత్యం పెరుగుదల అడవి అడ్డదారుల మీద ఆధారపడిన మావోయిస్టులకు ఇది తట్టుకోలేని దెబ్బగా మారిందని పేర్కొనవచ్చు. చత్తీస్‌గఢ్%–%తెలంగాణ సరిహద్దుల్లో పునరావాస పథకాల ప్రభావంతో లొంగుబాట్లు పెరుగుతున్నాయి. కుటుంబాలతో కలిసి అడవులను వదిలి బయటకు వస్తున్న మావోయిస్టుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.అగ్ర నాయకత్వం కోల్పోవడం,అడవుల్లో ఆహార%–%ఔషధాల సంక్షోభం,భద్రతా బలగాల ఒత్తిడి,ప్రభుత్వ పునరావాస ప్యాకేజీలు ఆకర్షణ,స్థానికుల అభివృద్ధి దిశలో జరుగుతున్న రోడ్లు, విద్యుత్, వైద్య వసతులు,మావోయిస్టుల అడ్డు అడ్డుగోడను కూల్చేస్తున్నాయి. రాబోయే నెలల్లో పెద్ద దాడుల సామర్థ్యం తగ్గిపోయే అవకాశం ఎక్కువ. మావోయిస్టుల కార్యకలాపాలు ఇప్పుడు "చిన్న గ్రూపుల" స్టేజీకి తగ్గినట్టు చెబుతున్నారు.అదే సమయంలో అడవి ప్రాంతాల్లో సైన్యం శాశ్వత శిబిరాలు,గ్రామాల్లో అభివృద్ధి పనుల వేగం,పునరావాస పథకాల కొనసాగింపు,ఇవి అన్నీ కలిసి మావోయిస్టు ఉద్యమాన్ని పూర్తిగా బలహీనపరుస్తున్నాయి.అయితే కొన్ని అగ్రవర్గాలు ఇంకా అడవుల్లో దాక్కునే అవకాశం ఉంది.ఐఇడి పేలుళ్లు, అకస్మిక దాడులు లాంటివి పూర్తిగా ఆగిపోవడానికి ఇంకా మరికొంత సమయం పట్టవచ్చు.

**సామాన్యుడి దృష్టిలో "ఎర్రపుజెండా" తగ్గుతోంది**

అడవుల్లో ఎర్ర జెండాలు ఎగురేసిన మావోయిస్టు గుంపులు, అనేక దశాబ్దాలుగా స్థానికుల జీవనంపై గాఢ ప్రభావం చూపాయి. కానీ ఇప్పుడు గ్రామాల్లో కనిపిస్తున్న మార్పు స్పష్టంగా చెబుతోంది."భయపు దశ క్రమంగా ముగిసే దిశగా సాగుతోంది."అభివృద్ధి, భద్రత, పునరావాసం ౦ మూడు చక్రాలు కలిసి మావోయిస్టు ఉద్యమాన్ని చివరి దశకు నెట్టుతున్నాయని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి.ఎప్పుడు గర్జించే తూటాల స్వరం ఇప్పుడు పలుచబడుతోంది.అడవుల్లో ఎర్రజెండా ఎగరేసిన శక్తి,ఇప్పుడు లొంగుబాటు నినాదం, పత్రాలు చేతబట్టి బయటికి వస్తోంది.రాబోయే రోజుల్లో మావోయిస్టు ప్రభావం "చరిత్ర పుటలు"లోకి మళ్లే అవకాశం ఎక్కువ.

# కార్మికుల గైర్హాజరు వల్ల ఉత్పత్తికి విఘాతం - జీఎం రాధాకృష్ణ..

**మందమర్రి, డిసెంబర్ 01(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో నవంబర్ నెలల్లో జరిగిన ఉత్పత్తి ఉత్పాదకత తోపాటుగా సంక్షేమ కార్యక్రమాల పై ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ గడిచిన నవంబర్ నెల ఏరియాలో 68% బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు, 33 రేకుల బొగ్గు రవాణా జరిగినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ గనులలో కార్మికుల గైర్హాజరు వల్ల ఉత్పత్తికి విఘాతం కలిగి సింగరేణి సంస్థకు ఆర్థిక నష్టం వాటిల్లుతుందని ఈ సమస్యను పరిష్కరించడానికి యూనియన్ నాయకులతో కలిసి ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకుల సహాయ సహకారాలతో అండర్ గ్రౌండ్ గనులలో నూరు శాతం ఉత్పత్తి సాధించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గైర్హాజరు శాతాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ నెలలో కే.కే ఓ.సీలో పి.ఓ.బి ప్లాంట్ ను ప్రారంభించడం జరిగిందని ఈ.పీ.ఓ.బి ప్లాంట్ వలన కాసిపేట 1వ గనికి ఎటువంటి ఆటంకం లేకుండా సాండ్ స్టోయింగ్ మెటీరియల్ అందజేయడం జరుగుతుందని అన్నారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ కోసం సీ.ఎం పి.ఎఫ్ లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మాజీ ఉద్యోగులకు సీ.ఎం.పీ.ఎఫ్ అధికారులచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. బదిలీ వర్కర్ ల నుండి జనరల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ ఇవ్వడం జరిగిందని, ప్రతి ఉద్యోగి ఉత్పత్తి పని గంటలను సద్వినియోగం చేసుకొని సంస్థ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ఫేస్ 2కి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ బుధవారం రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ఫేస్ 1లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు. జి.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ.అండ్ ఎం బాలాజీ భగవతి జ, డీ.జీ.ఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్, సీనియర్ పి.ఓ శంకర్ పాల్గొన్నారు.






# కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన కాంగ్రెస్ నేతలు

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 01ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండల కేంద్రం లో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల మీటింగ్‌లో ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మరియు ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు మరింత చురుకుగా పనిచేసి, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. పార్టీ బలపడేందుకు ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రాంతీయ నాయకులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనావాసాల్లో వైన్స్ షాపు వద్దంటూ మహిళల ఆందోళన

**జనం న్యూస్ డిసెంబర్ 01 ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో:** రెబ్బెన మండలంలోని గోలేటి గ్రామంలో జనావాసాల మధ్య వైన్స్ షాపును ఏర్పాటు చేయొద్దంటూ మహిళలు సోమవారం ఆందోళనకు దిగారు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న వైన్స్ షాపు వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు బైఠాయించి ధర్నా నిర్వహించారు. వైన్స్ షాపు వల్ల తమ కుటుంబాలు, ముఖ్యంగా పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జనావాసాల మధ్యలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు పెరిగే ప్రమాదం ఉందని, మహిళల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. వెంటనే స్పందించి వైన్స్ షాపును జనావాసాలకు దూరంగా మార్చాలని ఎక్సైజ్ అధికారులను వారు డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలు కూడా మహిళల ఆందోళనకు మద్దతు తెలియజేశారు. ఇదే తరహాలో, నిన్న కాగజ్ నగర్ మండలంలోని ఈస్గాంలో కూడా వైన్స్ షాపు ఎత్తివేయాలని స్థానికులు ఆందోళన చేపట్టగా, ఆందోళనకారులకు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మద్దతు తెలిపారు. గ్రామాల్లో వరుసగా జరుగుతున్న ఈ నిరసనలతో మద్యం దుకాణాల ఏర్పాటు పై మరింత చర్చ



# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

**మంచిర్యాల,1,డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమల సతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులముల బాలుర కళాశాల, సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి సోమ వారం సందర్శించారు. విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లక్ష్యాన్ని స్పష్టంగా ఉద్దేశించుకుని పట్టుదలతో సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ అభ్యాసకాలం చాలా విలువైనదని, ఈ కాలంలో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్తులో మన జీవితాలను నిర్దేశిస్తాయని తెలిపారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానాన్ని సాధించాలన్నారు. సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి, కె. ధర్మానంద్ గౌడ్, సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి (ట్రైనీ) ప్రశాంత్, వసతి గృహ సంక్షేమ అధికారి కుమారస్వామి,, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత సిబ్బంది తో కలిసి రక్తహీనత లోపించిన 9నెలల గర్భవతి సుర్పం జ్యోతి

**బాడీలో రక్తం4శాతమే ఉండ డంతో తల్లి,బిడ్డల ప్రాణాలకు హాని కలగకుండా**

**వాహనంలో సిబ్బంది తో సహా తీసుకువెళ్లి మంచిర్యాల ప్రభు త్వ ఆస్పత్రిలో రక్తం అందించే ప్రయత్నం చేస్తాం డా"నవత**

**డిసెంబర్ 01,సిర్పూర్ (టి) నియో జకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని చీలపల్లి హాబిడేషన్ పరిధిలో మెట్పల్లి గ్రామానికి చెంది సుర్పం జ్యోతి అనే మహిళ 9 నెలల గర్భవతి,ఈమెకు 4 గ్రాముల రక్తం ఉండడంతో పిహెచ్సి లోన్ వెళ్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత తన సిబ్బందితో కలిసి ఎన్నోసార్లు మారుమూల గిరిజన గ్రామమైన మేడిపల్లి వెళ్లి రక్తహీ నత మహిళను పరిశీలించి శరీరం లో బ్లడ్ లేదని నిర్ధారించి దాని వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి వివరించి,విశ్లేషించి, క్లుప్త కరించి చెప్పారు. వివిధ రకాల వ్యాధులు ప్రబలుతాయని అన్నారు.ఆరోగ్యం క్షీణిస్తుందని రక్తం ఎక్కించాలని లేకుంటే ,తల్లి బిడ్డలకు ప్రాణానికి ముప్పు ఉంటుందని, సూచించి నప్పటికీ ఒప్పుకోకపోవడంతో ఈరోజు ఆ గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో ఆ అనారోగ్య మహిళ జ్యోతి భర్తను తన సిబ్బందితో కలిసి వివరించారు. ఈ రెండు మూడు రోజుల్లో శరీరంలో రక్తం లేనట్లయి తే ఆరోగ్యం క్షీణించి తల్లి బిడ్డల ప్రాణాల ముప్పు వాటిల్లుతుందని అన్నారు.అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత మాట్లాడు తూ.. మీ శరీరంలో రక్తం నాలుగు శాతానికి తగ్గిందని రక్తం లేకుంటే శరీర అవయవాల భాగాలపై అనారోగ్య ప్రభావం ఏర్పడు తుందని. తల్లి బిడ్డల ప్రాణాలకు హాని ఉంటుందని అన్నారు. అదేవిధంగా రక్తహీనతతో లివర్, కిడ్నీ,హార్ట్ ఎటాక్,పచ్చకామెర్లు లాంటి వివిధ అనారోగ్య సమస్య లకు దారితీస్తుందని అందువల్ల రక్తం ఎక్కించుకోవాలని, మీకు ఎలాంటి నయా పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ వాహనాన్ని పంపించి సిబ్బందితో సహా మీకు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి రక్తం ఎక్కించే ఏర్పాట్ల ను చేస్తామని అన్నారు. రెండు రోజులలో రక్తం ఎక్కించుకోని ఆరోగ్యజాగ్రత్తలు పాటించాలని, అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేకుంటే సమస్య పెరిగి ఆరోగ్యం క్షీణించి విషమ పరిస్థితులో ప్రవేట్ ఆసుపత్రుల పాలై లక్షలు ఖర్చు చేసిన ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. ఆరోగ్యం పై పలూ సూచనలు సలహాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేట్ పద్మావతి,శరణ్య,ఏఎన్ఎం, ఆశ వర్కర్లు బాధిత మైల కుటుంబ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.






# బాక్సింగ్ లీగ్‌లో నిహితకు రజత పతకం

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 01( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్‌కు చెందిన కస్తూరి శ్రీ నిహిత కిక్‌బాక్సింగ్‌లో ప్రతిభ చూపిస్తూ మరో విజయాన్ని సాధించింది. గత మూడు సంవత్సరాలుగా మాస్టర్ జీ గీతా దేవి శిక్షణలో కరాటేలో ప్రావీణ్యం సాధిస్తున్న నిహిత, 30 నవంబర్ 2025 న మంచిర్యాల్‌లో నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా కిక్‌బాక్సింగ్ లీగ్‌లో కటాస్ విభాగంలో రజత పతకం (సిల్వర్ మెడల్) కైవసం చేసుకుంది.ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శన చేసి, ఈ నెల మధ్యప్రదేశ్‌లో జరగనున్న వెస్ట్‌జోన్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌కు నిహిత ఎంపికైంది. ఆమె సాధించిన విజయంపై మాస్టర్ జీ గీతా దేవి, గ్రాండ్ మాస్టర్ ఆవుల రాజు నర్సు అభినందనలు తెలియజేశారు. ఆమె విజయంతో పరిశీలకుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

# కిక్‌బాక్సింగ్‌లో స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థినులు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 01( ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో నవంబర్ 30న జరిగిన 89వ అస్మిత ఖేలో ఇండియా కిక్‌బాక్సింగ్ ఉమెన్స్ సిటీ లీగ్ 2025-26 పోటీల్లో రామకృష్ణాపూర్‌కు చెందిన జూల శ్రీనివాస్ శిష్యులు ఇద్దరు స్వర్ణ పతకాలు సాధించి జిల్లాకు గౌరవం తీసుకొచ్చారు.ఈ పోటీలలో ఎస్. తస్విక 26 కేజీ విభాగంలో, నక్క సంవేద్య -24 కేజీ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరచి స్వర్ణ పతకాలు తమ ఖాతాలో వేసుకున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా డిసిసిసి అధ్యక్షుడు, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి రఘునాథ రెడ్డి, రాష్ట్ర కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు సూదముల హరికృష్ణ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి సమాజంలో ప్రతీ ఆడపిల్ల ఆత్మరక్షణకు ఉపయోగపడే క్రీడలు నేర్చుకోవాలని, క్రీడలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ విజయాలపై కోచ్ జూల శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థినుల కష్టపడి సాధన ఫలితమే ఈ స్వర్ణపతకాలు అని తెలిపారు.కార్యక్రమంలో కిక్‌బాక్సింగ్ జనరల్ సెక్రటరీ శ్రీలత, ఎస్‌జీఫ్ సెక్రటరీ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

